# పిండివంటలు

ఆనందరావు ఆఫీసునుంచీ రాగానే, సుశీల "ఏమండి! మీరు త్వరగా డ్రస్ మార్చుకుని, ముఖం కడుక్కురండి మీకు టిఫిన్ పెడతాను" అంది.

"ఏమిటీ! మళ్ళీ క్రొత్త ప్రయోగం యేమయినా చేశావా నాకు పిండివంటలు చేయడంచేత కాదు. ఆ మాట నిర్మొహమాటంగా చెపితే నాకు కోపంవస్తుంది."

"ఈసారి నేను చేయలేదులెండి. పక్కయింటి సుజాత మైసూర్ పాకులుచేసి పంపించింది."

"అయితే సరే! ఇప్పుడే వస్తాను వుండు" అని టవల్ తీసుకుని బాత్‌రూమ్ లోకి వెళ్ళి ముఖంకడుక్కు వచ్చాడు. సుశీల వొక ప్లేటులో మూడు మైసూర్‌పాక్ ముక్కలు పెట్టి తీసుకువచ్చి యిచ్చింది. అవి తింటు.

"స్వీట్స్ అంటే యిలావుండాలి. నువ్వుచేస్తావు. రుచిపచి వుండదు. రవ్వలడ్డుచేశావు. గుండ్రాయిపెట్టి పగులకొట్టవలసి వచ్చింది. గులాబ్ జామ్‌అని పానకం తయారుచేసి, యేదో వుండలు చేశావు అందులో బజ్జీలుచేస్తే విపరీతమైన కారం వేస్తావు. నువ్వు చేసిన చేగోడీలు తింటే పళ్ళు వూడిపోతాయి."

"చాల్లెండి! నేను యేమిచేసినా మీకునచ్చవు, నేను కాలేజీలో చదువుకోవడంవలన వంటలు, పిండివంటలు అవిచేయడం నేర్చుకోలేదు, అప్పటికీ మాఅమ్మ కొన్ని పిండివంటలు చేయడం నేర్పింది, కొన్ని నేను "వంటలు— పిండివంటలు" పుస్తకం చూసి నేర్చుకున్నాను. కొన్ని వారపత్రికలలో వనితాలోకం వ్యాసాలు చదివి నేర్చుకున్నాను. కొన్ని రేడియో ద్వారా విని నేర్చుకున్నాను."

"అందువల్లనే, ఈ కాలంలో పెళ్ళి చేసుకోదలచుకున్న యువకులకు నేనుయిచ్చేసలహా యేమిటంటే పిల్ల అందంగా వుంది. చదువుకుంది అని మురిసిపోయి పప్పులో కాలు వేయకుండా, కాస్తదూరం ఆలోచించి, ఈపిల్లకు వంటచేయడంచేత నవునా, అనేవిషయం ముఖ్యంగా తెలుసుకుని, మరీ పెళ్ళి చేసుకోవడం మంచిదని"

బి. విద్యాసాగర్

"మీ సలహాలు యెవరికీ అక్కర లేదు. ఎవరూ మీలాగా ఆలోచించరు...... అయినా మీరు నేను యేపిండివంట చేసినా మెచ్చుకోరు అదె సుజాతచేసిన మైసూర్ పాక్‌లు చూసి మెచ్చుకుంటున్నారు. పోనిలెండి! మీరు యేమిఅడిగినా యిక నేను చేసిపెట్టను. కావాలంటే, హోటలు నుండి తెప్పించుకుని తినండి మీకు మనస్సు తీరుతుంది" అంది సుశీల కోపంగా "సుశీలా నువ్వు కోపం తెచ్చుకోకూడదు. నామాటవిని కాస్త ఆసుజాతదగ్గర పిండివంటలు యెలా చేయాలో నేర్చుకో!" అన్నాడు ఆనందరావు

X X X

వారం రోజులు గడిచాయి. సుజాత, భర్త రాఘవరావుకు, వొకశలవురోజున, ప్లేట్‌లో టిఫిన్ తెచ్చియిచ్చింది.

"అక్కరలేదు! నువ్వు యేమిచేసినా బాగుండదు. నేను పిండివంటలు చేయడంచేత కాదు" అన్నాడు రాఘవరావు.

"ఇవి నేను చేసింది కాదండీ! పక్కయింటి సుశీల జిలేబి చేసి, కొద్దిగాపంపించింది. రుచిచూడండి" అంది సుజాత.

"అయితే సరె! నువ్వు చేసిందేమో, బాగుండదనుకున్నాను" అని రుచిచూసి "ఇలా వుండాయి జిలేబిఅంటే...... నువ్వు చేస్తావు. రుచిపచి వుండదు. నేను వంటచేత కాదు. పప్పులో వుప్పు యెక్కువ వేస్తావు. పులుసులో కారం

[20 వ పుట చూడండి]


## మంచివార్త

పరోమియోపతి, ప్రకృతివైద్యముల వల్ల సాధ్యముకాక వదిలివేయబడిన అన్ని వ్యాధులకు నయంకాచికిత్స చేయబడును ఈచికిత్సవల్ల దేహము లోని వ్యాధులు తొలిగిపోవుటయే గాక నూతనయవ్వనము కలుగును లావుపాటివారు సన్నగను బలహీనులు బలవంతులుగాను చేయబడుదురు వివరములు కోరువారు పోష్టు ఖర్చులకు ఒకరూపాయిపంపవలెను

శ్రీ యోగాశ్రమము
పెదవాల్తేరు పోష్టు;
విశాఖపట్నం-3

[ 5వ పేజీ తరువాయి ]

మొక్కు పవేస్తావు. చారు బ్రాగా లాగే, పసుపువేసిన వేడినీళ్ళు తాగి నట్లు వుంటుంది. అసలు నా అనుమానం నువ్వు చారు చేయాలంటే పిల్లవాడికోసం ఫ్లాస్కులో వుంచిన వేడినీళ్ళలో కొద్దిగా చారుపొడి పసుపు అవీవేసి నా ముఖాన కొడుతున్నావని."

"చాలులెండి! నేనేమి చేసినా మీకు నచ్చదు"

"అందుకనే, కొన్నాళ్ళపాటు, మీ అమ్మదగ్గర వంటలో శిక్షణ పొంది రమ్మంటున్నది."

"నాకు వంటచేత కాకపోతే కదా వొకరిదగ్గర నేర్చుకోవడానికి"

"చాలయితే, నువ్వుచేసేనవన్నీ అలం తగలడతాయేమి! ... పోనీ సుశీలదగ్గర కొన్నాళ్ళపాటు వంట చేయడం నేర్చుకోకూడదు!"

బాగుంది! పొరిగింటి పుల్లకూర రుచిఅని, సుశీల చేసిన జిలేబి మీకు బాగుంది. అలాగే ఆనంద్ రావు రావుగారికి నేను చేసిన మైసూర్ పాకులు బాగున్నాయి. సుశీలకు వంటచేతకాదు, నాదగ్గర నేర్చుకోమని ఆనందరావుగారు అంటున్నారు. ఇప్పుడే మంటారు!

"ఏమిటి! సుశీలకు వంటచేత కాకపోవడమేమిటి! బాగాచేస్తుంది"

"అవునండి! ఇంట్లో వాళ్ళకు నచ్చదు. బయటవాళ్ళకు అవే అమృతం లాగా వుంటుంది" అంది సుశీల.

# కోళ్ళ పెంపకము - ఆరోగ్యకరమైన పరిసరములు

కోళ్ళు ఆరోగ్యముగా పెరుగుటకు వాటి పరిసర వాతావరణము ఎంతైనా ముఖ్యమైనది. కోళ్లు నివసించే పరిసర ప్రాంతములలో తేమ, బురద మొదలైనవి లేకుండా జాగ్రత్తపడాలి. దీనివలన ఈగలు, దోమలు వృద్ధిచెందకుండా కోళ్ళకు తగిన రక్షణ కలుగుతుంది.

కోళ్ళు నివసించుటకు నిర్మించబడిన గూళ్ళలో తగినంత వెలుతురు ప్రసరించునట్లు ఏర్పాటుచేయాలి. ఎక్కువ చలిగాను, ఎక్కువ వేడిగాను లేకుండా సమశీతోష్ణముగా వుండునట్లు కోళ్ళు నివసించే గూళ్ళలో తగిన ఏర్పాటు చేయాలి, కోళ్ళ ఆహారమును తినే పరోపజీవులను వాటి పరిసరములకు చేరకుండా జాగ్రత్త పడాలి. గూళ్ల లోపలి భాగములో చెదలు పట్టకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలి.

పెంచేకోళ్లు ఎంత మంచి జాతికి చెందినవైనా, వాటికి ఆరోగ్యకరమైన పరిసరములను ఏర్పాటుచేయకపోయినట్లయితే అవి బాగా వృద్ధిచెందవు. కోళ్ళను ఇరికిరిసినట్లు గూళ్లలో వుంచుటవలన అవి అనారోగ్యమునకు గురిఅగుటయేగాక చాలాకోళ్లు చచ్చిపోవచ్చును ముఖ్యముగా అటువంటి పరిసరములలో ఒకదానిలో ఒకటి పొట్లాడుటచే కొన్ని కోళ్ళు చచ్చిపోతాయి. ఇటువంటి పరిసరములలో పెట్టిన కోడిగ్రుడ్లుకూడా ఎక్కువ భాగము పాడైపోతాయి.

ప్రస్తుతము మన దేశములో కోళ్ళ పరిశ్రమ ఆధునిక పద్ధతులపై అభివృద్ధి చెందుతూంది కోళ్లపెంపకపు కేంద్రములలో వేలసంఖ్యలో కోళ్ళను పెంచుతున్నారు. వీటికి అనువుగా ఆధునిక పద్ధతులలో అనేక సౌకర్యములు కలిగించబడుతున్నాయి. తగినంత గాలి, వెలుతురు, వెచ్చదనము లభించునట్లు తగిన ఏర్పాట్లు చేయబడుతున్నాయి. ఒకే గూటిలో ఎక్కువ కోళ్లను వుంచినప్పుడు వాటికి తగిన గాలి ధారాళముగా లభించాలి. ఆ విధముగా ఏర్పాటులేకపోయినట్లయితే తేమవలన లోపలిగాలి అమోనియా వాయువుతోనిండి కోళ్ళకు హాని కలుగజేస్తుంది.

ఉత్తర హిందూదేశములో శీతకాలములో విపరీతమైన వేడిగాలులు వుండుటచే ఈ వాతావరణ పరిస్థితులకు అనుకూలముగా కోళ్ళు నివసించుటకు పొడిగావుండే మెత్తని ఏర్పాటు చేయాలి. ఈ మెత్త పొడిగా లేనప్పుడు కోళ్ళు సరిగా వృద్ధిచెందలేవు. అనుకూలమైన పరిస్థితులలో వాటిని పెంచనప్పుడు కోడిగ్రుడ్ల పరిమాణము, కోళ్ళ శరీర పరిమాణము బాగా తగ్గిపోతుంది.

దేశములో అనేక ప్రాంతములలో కోళ్ళను లక్షల సంఖ్యలో పెంచుతున్న కోలదీవాటిలో అంటువ్యాధులుకూడా బాగా వ్యాపిస్తున్నాయి. వీటిని నిరోధించుటకు కోళ్ళను పెంచే పరిసరములలో ఆరోగ్యకరమైన పరిస్థితులను కల్పించాలి. కోళ్లు నివసించే గూళ్ళలోనికి ధారళముగా వెలుతురు, గాలి సోకునట్లు తగినచర్యలు తీసుకోవాలి.

(ఐ. సి. ఏ. ఆర్.)